www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 2 డిసెంబర్ 2022



ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకొస్తున్న ఔత్సాహికులకు అన్నివిధాల ప్రోత్సాహకాలు అందించాలని, సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో కలెక్టర్ పరిశ్రమల స్థితిగతులు – అనుమతులు-ప్రోత్సాహకాలపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల నిర్మాణాలకు క్షేత్రస్థాయిలో భూముల కేటాయింపు, మౌలిక వసతుల కల్పన, రుణాల మంజూరుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మారతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్ఎం చంద్రశేఖర్, డిటిసి చందర్, డిపిఒ ధనలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్, విద్యుత్, ట్రాన్స్‌కో ఎస్ఈలు వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, పలు పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

పార్టీలకు సర్వే గుబులు..!

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉండగానే సర్వేలు వేగంగా సాగుతున్నాయి. రాజకీయ పార్టీలతోపాటు, పలు ప్రయివేటు సంస్థలు, ఈ సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఇందుకోసం భారీగా ఖర్చు చేస్తున్నారు. పక్కా కంప్యూటర్ ఆధారంగా ఈ సర్వే సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నివేదిక ఆధారంగానే రానున్న ఎన్నికల్లో టికెట్లు కేటాయింపు చేస్తారని తెలియడంతో ప్రస్తుత ఎంఎల్ఎలు, ప్రతిపక్ష నేతల్లో సర్వే గుబులు పట్టుకుంది. రాజకీయ పొత్తుల విషయాలు చర్చసాగుతోంది. ప్రస్తుతం ఉన్న ఎంఎల్ఎల్లో ఎక్కువ మంది అధికారపార్టీ టికెట్ కోల్పోతారని ప్రచారం సాగుతోంది. ఏం జరుగుతుందో చూడాలి.

◆అధికారపార్టీకి మిశ్రమ ఫలితాలు

◆నివేదిక ఆధారంగా టికెట్లు

◆అధికారపార్టీ నేతల అసంతృప్తి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో తమ సత్తాచాటు కోడానికి, ప్రజల్లో తమకు ఉన్న బలమెంతో తెలుసుకోవడానికి రాజకీయపార్టీలతోపాటు, ప్రవేటుసంస్థలు వేగంగా సర్వేలు నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో మూడు ఆర్గనైజేషన్లు పక్కాగా సర్వే చేస్తున్నాయి. పీపుల్స్ పల్స్ ప్రయివేటు సంస్థతోపాటు, మరికొన్ని సంస్థలు సర్వేల్లో ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే పీపుల్స్ పల్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వ్యాపితంగా సర్వే నిర్వహిస్తుంది. నెల్లూరు జిల్లాలోనూ కొద్ది రోజులుగా దశలవారీగా సర్వేచేస్తున్నాయి. ఇందులో అన్ని నియోజకవర్గాలు, గ్రామాలు, కులాలు, వర్గాలు, యువత, నిరుద్యోగులు, మహిళలు, ఇలా అన్ని వర్గాల్లో పక్కాగా సర్వేచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ప్రత్యేక శిక్షణ ఇచ్చి సాంకేతికపరంగా నిర్వహిస్తున్నారు. బ్యాలెట్ పేపర్లు ఉపయోగించి, బాక్సుల్లో ఓట్లు వేయిస్తున్నారు. రాజకీయపార్టీలతోపాటు, పలు ప్రయివేటు సంస్థలు, ప్రభుత్వ పరంగా చెందిన సంస్థలు, ప్రశాంత్ కిషోర్ టీమ్ సర్వేల్లో నిమగ్నమై ఉన్నాయి. పికె టీమ్ ప్రత్యేకంగా ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందుతున్న పరిస్థితులు, స్థానిక ఎంఎల్ఏ పనితీరు, నాయకుల నాయకత్వ లక్షణాలు, రానున్న ఎన్నికల్లో అధికారపార్టీ పరిస్థితి ఏమిటి అలా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. ప్రధానంగా అన్ని సర్వేల్లో అధికారపార్టీకి వ్యతిరేకంగా ప్రజా తీర్పు ఉన్నట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నా ప్రయోజనం లేదంటూ ఎక్కువ మంది తమ అభిప్రాయాలు తెలుపుతున్నట్లు సమాచారం. ప్రజల జీవన విధానంలో వచ్చిన మార్పులు, రాష్ట్రంలో జరుగుతోన్న వివాదాలు, ఆందోళన తదితర అంశాలు నష్టం చేకూర్చేలా ఉన్నాయి. వైసిపి అధిష్టానం టికెట్ నిరాకరించడానికి అవకాశం ఉన్న వ్యక్తులను పక్కన పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో ఎంఎల్ఎలపై వ్యతిరేకత ఉన్నట్లు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ సర్వేల్లో ప్రస్తుత ఎంఎల్ఎల్లో కాస్త ఆందోళన నెలకొంది. మరికొందరు టికెట్ ఇవ్వకపోయినా పర్వాలేదంటూ చెబుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోన్న, అది ప్రతిపక్ష పార్టీ టిడిపికి అనుకూలంచేలా కనిపించడం లేదు. న్యాయకత్వ లోపం ప్రధానం కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల విషయం చర్చకు వస్తుంది. ప్రధానంగా అధికారపార్టీపై వ్యతిరేకత కనిపిస్తున్నా ప్రతిపక్షాలకు అది ఏలా ప్రయోజనమనే విషయంలో తర్జనపడుతున్నట్లు సర్వేల్లో తెలిసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రతిపక్షపార్టీనేతలు మాత్రం ప్రభుత్వ వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని భావన కనపర్చుతున్నారు. ప్రజల్లో ఏపార్టీపైనా విశ్వాసం కనిపించడం లేదు. నెల్లూరు నగరంలో మకాం వేసి సర్వే బృందాలు తిరుగు తున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక బృందాలు పెట్టి సర్వే చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత హడావుడి చూస్తుంటే రాష్ట్రంలో ఎన్నికలు ముందుగానే వస్తాయనే అనుమానం కలుగుతోంది. ఈ సర్వేల నివేదికలు తెలుసు కోడానికి అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు చొరవ తీసుకుంటున్నారు. టికెట్స్ కోసం ప్రయత్నం చేస్తే అభ్యర్థులు ఏ పార్టీ అయితే బాగుంటుందనే ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.



సర్వే పత్రం ఇలా..

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : కాకాణి

మాట్లాడుతున్న మంత్రి 'కాకాణి'

ప్రజాశక్తి-నెల్లూరు: రానున్న రోజుల్లో వ్యవసాయ మార్కెట్లకు అనుగుణంగా ఎగుమతి ధాన్యం రకాలపై రైతులకు అవగాహన కల్పించి తద్వారా వారికి గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు నివారించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ పంట సాగుకు ముందే మార్కెట్ డిమాండ్ ధాన్యం రకాలపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. అందుకనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా వచ్చే సీజన్లో మార్కెట్ డిమాండ్ గల ధాన్యం రకాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. సమావేశంలో విజయవాడ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, కమిషనర్ అరుణ్ కుమార్, పౌర సరఫరాల శాఖ ఎం.డి వీరపాండ్యన్, ఎఫ్.సి.ఐ, తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన రుణాలను మరో 9267 మంది లబ్ధిదారులకు మంజూరు చేసి డిసెంబరు నెల చివరినాటికి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డీఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కె.వి.సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం డీఆర్‌డిఎ కార్యాలయంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం, నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు కార్యక్రమానికి సంబంధించి అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించారు. 17 మండలాలకు చెందిన ఎపిఎంలు పాల్గొన్నారు.

'ఎల్ఆర్ఎస్' గడువు పొడిగింపు

ప్రజాశక్తి-నెల్లూరు : లే అవుట్ రెగులేషన్ స్కీం (ఎల్.ఆర్.ఎస్) గడువును 2023 వ సంవత్సరం జనవరి నెల 31వ తేదీ వరకు పొడిగించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లే అవుట్ యజమానులకు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత సూచించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్ మేళాను నిర్వహించారు. ఎల్.ఆర్.ఎస్ మేళాలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

నెల్లూరు : పొరుగు రాష్ట్రాల నుంచి తక్కువ ధరలకు మద్యం కొనుగోలు చేసి జిల్లాలో విక్రయిస్తున్న మద్యం ముఠాను సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం సెబ్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎఎస్‌పి కృష్ణకిశోర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు సెబ్ పోలీసు స్టేషన్ ,అనంతసాగరం మండలం పరిధిలోని కచ్చిరేవారిపల్లి ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఆ ప్రాంతానికి చెందిన బత్తల పుల్లయ్య కర్నాటక రాష్ట్రానికి చెందిన మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ మద్యం బాటిళ్ల కడప ప్రాంతానికి చెందిన బత్తల మణి అనే వ్యక్తి కర్నాటకలోని చింతామణి ప్రాంతం నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయింది. నిందితుడు పుల్లయ్యను సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లక్ష రూపాయల విలువ చేసే 79 లీటర్ల మద్యం సీసాలను సాధీనం చేసుకున్నారు. పుల్లయ్యకు మద్యం సరఫరా చేస్తున్న మణి అనే నిందితుడు పరారిలో ఉన్నాడు.

ఓటరు నమోదుకు కార్యాచరణ

నెల్లూరు :యువత ఓటు నమోదు చేసుకునేందుకుఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల ఉన్నతాధికారులకు తెలిపారు. గురువారం ఢిల్లీ నుంచి కేంద్ర సీనియర్ ఉప ఎన్నికల కమిషనర్ ఎస్ హెచ్ నితేష్ వ్యాస్ రాష్ట్రంలోని కలెక్టర్లతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్లు– జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, కొత్త ఓటర్ల నమోదు, వివిధ క్లేయిముల పరిష్కారం గత ఓటర్ల జాబితా తో నేటి జాబితా పోలిక, యువ ఓటర్ల తగ్గుదలను భర్తీ చేసేందుకు తీసుకోవాల్సిన వ్యూహాలను ఉప ఎన్నికల కమిషనర్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో చర్చించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. నగర కమిషనర్ డి హరిత, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు మలోల సీనా నాయక్, కరుణ కుమారి, జడ్పీ సీఈవో చిరంజీవి, తెలుగంగ ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ ఎంవి సుధాకర్, తహాశీల్దార్ నిర్మలానంద బాబా పాల్గొన్నారు.

సర్వేపల్లి భూ కుంభకోణాలకు కేంద్రం

టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :సర్వేపల్లి నియోజకవర్గం భూ కుంభకోణాలకు కేంద్రంగా మారిపోయిందని, వంద కోట్లు విలులైన ఆస్తులు అధికారపార్టీనేతలు కాజేస్తుంటే అధికారులు సహకరిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల కోట్ల విలువైన వెంకటాచలం సీతమ్మ చలివేంద్రం భూములపై కాకాణి బినామీలపై ఆ భూములను కాజేయడానికి తహాశీల్దార్ ఐఎస్ ప్రసాద్ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. అధికారులపై చర్యలు తీసుకోలేని నిస్సాహయస్థితిలో కలెక్టర్ ఉన్నారన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాపాల్లో భాగస్వాములవుతున్న అధికారులు ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు. పొదలకూరు మండలం, ప్రభగిరిపట్నం షుగర్ ఫ్యాక్టరీ భూములపైనా కాకాణి కన్ను వేశారన్నారు. వెంకటాచలంలో జాతీయ రహదారి పక్కన 300 ఎకరాల భూమిని అప్పట్లో ఎవరో మహానుభావులు సీతమ్మ చలివేంద్రం పేరుతో దేవాదాయ శాఖకు అప్పగించారని, ఈ భూముల ఆక్రమణలపై గతంలోనే కొందరు భక్తులు కోర్టును ఆశ్రయించారన్నారు. 300 ఎకరాలు దేవాదాయ శాఖ భూమి అని హైకోర్టు స్పష్టం చేసిందని, కొన్ని అక్రమ కట్టడాలను గతంలో దేవాదాయ, రెవెన్యూ అధికారులు కలిసి పోలీసుల సహకారంతో కూల్చివేశారన్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధికారంలోకి వచ్చికా ఆ విలువైన భూములను కాజేసేందుకు ముఠా రంగంలోకి దిగిందని విమర్శంచారు. తొలుత .జాతీయ రహదారి పక్కనే ఎకరా రూ.3 కోట్లు విలువ చేసే 75 ఎకరాల భూములపై కన్నేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తోలిత ఆ ముఠా కాకుటూరు వద్ద ఉండే రూ 60 కోట్ల విలువైన భూములను హాంఫట్ చేశార న్నారు. ఈ భూకుంభకోణాన్ని తాము అధికారంలోకి వచ్చాక వెలుగులోకి తీసుకొస్తామన్నారు. ఆ కుంభకోణంలో కేవలం కొందరిని జైలుకు పంపించి కీలకమైన తహశీల్దారు ఐఎస్ ప్రసాద్ ను మాత్రం తప్పించారన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు. గతంలో కరిముల్లా వెంకటాచలం ఎస్సైగా ఇద్దరు అమాయకుల చావుకు కారకుడయ్యాడు..ఆయన్ని తీసుకెళ్లి కాకాణి తన సొంత మండలం పొదలకూరుకు వేసుకున్నాడని, అధికారులు స్పందించకుంటే తామే లోకాయుక్తకు వెళ్లి వాస్తవాలు బయటపెట్టాల్సి వస్తుందన్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో నమోదైన ఫోక్స్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని కేసుల విచారణ సమయంలో సిబ్బంది అలసత్వం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని గుంటూరు డిఐటి సిఎం త్రివిక్రమ్‌వర్మ హెచ్చరించారు. గురువారం జిల్లా పోలీసు అధికారులతో గుంటూరు డిఐజి నేరసమీక్ష నిర్వహించారు. ఫోక్స్ కేసులపై లోతైన సమీక్ష నిర్వహించారు. కొన్ని కేసుల్లో దర్యాప్తు, మరి కొన్ని కేసులు ఇంకా విచారణ దశలో ఉండటానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.హైవేపై వాహనాల అతి వేగాన్ని తగ్గించడం ద్వారా ప్రమాదాలు నివారించొచ్చన్నారు.

పింఛన్ డబ్బుతో వలంటీర్ పరారీ

తోటపల్లిగూడూరు :వృద్ధుల పెన్షన్ పైకంతో ఉడాయించిన ఓ వాలంటీర్ ఉదంతమిది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మండలం లోని నరుకూరు పంచాయతీ ఇందిరా కాలనీకి చెందిన వాలంటీర్ వేగూరు గౌతమ్ కుమార్ రూ. 53 వేల పెన్షన్ పైకంతో గురువారం ఉదయం ఉడాయిం చాడు. పెన్షన్ల డబ్బుల కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న వద్ధులు, వితంతులు, వికలాంగులు వాలంటీర్ చేసిన ఘన కార్యం తెలియడంతో హతాశులయ్యారు. ఉడాయించిన వాలంటీర్ పై పెన్షన్ల బాధితులు అధికారుల దష్టికి తీసు కెళ్లారు. అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇదే పంచాయతీలో గతంలో ఓ వాలంటీర్ కూడా పెన్షన్ పైకంతో పారిపోవడం గమనార్హం.

వలంటీర్ వి గౌతమ్‌కుమార్

వైసిపి బలోపేతమే లక్ష్యం

రాపూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమకు ఏ బాధ్యత అప్పగించినా సమర్థవంతంగా నిర్వర్తించి వైసిపిని బలోపేతం చేయడమే ధ్యేయమని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన అనంతరం మొట్టమొదటి సారిగా పెంచలకోనలోన వచ్చారు.

రక్తదానం మిన్న

పొదలకూరు : రక్తదానం ప్రాణదానంతో సమానమని డిఎన్ఆర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సనత్ కుమార్, నోవా బ్లడ్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటర్ మోపూరు భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డేని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంగన శివశంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ షేక్.రఫీ, సీ.హెచ్. వేణుగోపాల్ రెడ్డి, బ్లడ్ బ్యాంకు స్టాఫ్ నర్స్ బీనామౌల్, హెల్పింగ్ హాండ్ సొసైటీ అధ్యక్షుడు కుంచాల. విజయభాస్కర్, టెక్నీషియన్స్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

వలంటీర్లకు అభినందనలు

ప్రజాశక్తి -ఉలవపాడు : కలెక్టర్ ఆదేశాల మేరకు ఉలవపాడు మండల అభివద్ధి అధికారి సహకారంతో ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు 10 మంది స్వర్ణ భారతి ట్రస్టు వారు నిర్వహించిన ఆపద మిత్ర అనే శిక్షణా తరగతులకు హాజరయ్యారు. గత నెల 19వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ శిక్షణ పొందిన కళాశాలకు హాజరైన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై సుధాకర బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. ప్రకతి విపత్తుల సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో నేర్పించారని తెలిపారు.

ట్రస్ట్‌కు విరాళం

నెల్లూరు : నగరంలోని మహాత్మాగాంధీనగర్‌లోఉన్న బాబా ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ షేక్ అమీర్ జాన్ వేదాయపాలెంలోని స్వర్ణదీపం చారిట్రబుల్ ట్రస్ట్‌కు వికలాంగులు, వృద్ధులకు సాయం నిమిత్తం రూ. 20,116 చెక్కును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిబి చా మేడం, ట్రస్ట్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

డిఎంహెచ్ఒ ఎం. పెంచలయ్య - జిల్లా వ్యాపితంగా అవగాహన ర్యాలీలు

నెల్లూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-నెల్లూరు : ఎయిడ్స్ రహిత సమాజ కోసం సమిష్టి కృషి అవసరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, పిఎంపి అసోసియేషన్ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి టౌన్‌హాల్ వరకు నిర్వహించిన భారీ ప్రదర్శనను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య జెండా ఊపి ప్రారంభించారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు కళాకారుల ప్రదర్శన, గీతాలపాన ఆకట్టుకున్నాయి. టౌన్ హాలులో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ, జిల్లా టిబి కంట్రోల్ అధికారి డాక్టర్ జి . వెంకట ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ వ్యాధి తగ్గుముఖం పట్టిందన్నారు. జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ అధికారి డాక్టర్ జి.వెంకటప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని హెచ్ఐవి గణాంకాలను నివేదిక రూపంలో చదివి వినిపించారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలల సమన్వయాధికారి డాక్టర్ఱ రమేష్‌నాథ్, సెట్నల్ సీఈవో పుల్లయ్య, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. నగరంలోని డికె ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డేని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణం నుంచి కెవిఆర్ పెట్రోల్ బంకు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కరణకుమారి, ప్రసన్నలు ఎయిడ్స్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు

కందుకూరు :ఎయిడ్స్ వ్యాధిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ విజయబాబు కోరారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఐసిడిఎస్ కార్యకర్తలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి విజయ్ బాబు మాట్లాడుతూ డాక్టర్లు, నర్సులు, ప్రజా ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించడం వల్ల ఎయిడ్స్ మహమ్మారిని నివారించటం జరిగిందన్నారు. ఇది పూర్తిస్థాయిలో నివారణ జరగాల ంటే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మండల న్యాయ సేవాధికారం సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఎజిపి కె హరి కోటేశ్వరరావు, సిడిపిఒ అంజమ్మ అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తోటపల్లిగూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ ధనుంజయ కుమార్ ఎయిడ్స్ వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల నుండి తోటపల్లి గూడూరు రోడ్డు వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్, ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. చిరంజీవి పాల్గొన్నారు.

రాపూరు : ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ ఏ రాజేష్ కుమార్ మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట నాయక్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నహీద్ పాల్గొన్నారు.

పొదలకూరు : పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కళాశాల నుంచి రాంనగర్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ జనార్ధన్ రావు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉలవపాడు : ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆరోగ్య కార్యకర్తల సహకారంతో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కందుకూరులో మాట్లాడుతున్న జడ్జి విజయ బాబు

టిడిపి ఆధ్వర్యంలో 'మాటా .. మంతి'..

'మాట మంతి" కార్యక్రమంలో దివి సౌభాగ్యమ్మ

ప్రజాశక్తి -కందుకూరు :టిడిపి ఆధ్వర్యంలో పలుకూరు పంచాయతీ పరిధిలోని పత్తిపాటివారిపాలెంలో "మాట మంత్రి" ఈ కార్యక్రమం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో జరిగింది. పత్తిపాటి వారిపాలెంలో అంతర్గత రోడ్లు , వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ మహిళలు సౌభాగ్యమ్మ దష్టికి తీసుకువచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనికి కూలీలు సక్రమంగా రావట్లేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి వంటగ్యాస్ సిలిండర్ ధరలు , నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదని తెలిపారు. సౌభాగ్యమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు శరమగీతం పాడే రోజులు దగ్గరప డ్డాయన్నారు. కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఎగా ఇంటూరి నాగేశ్వరరావు గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు. కందుకూరు మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు మన్నం శైలజ ,దావులూరి శేషమ్మ , పొట్లూరి అంజమ్మ , ఈదర సుజాత పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందజేత

నెల్లూరు :హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణకు 2022వ సంవత్సరంలో జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్య పరచడంలో విశేషంగా కృషి చేసిన పిఎంపి జిల్లా శాఖ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్‌కు జిల్లా అధికారులు ప్రశంసాపత్రం అందజేశారు. గురువారం టౌన్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్ నాథ్, డిఎంహెచ్ఒ పెంచలయ్య, సెట్నల్ సిఇఒ పుల్లయ్య చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.పి.ఎం.పి అధ్యక్ష శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజాస్వామ్య భారత దేశంలో ఓటు విలువను గుర్తించి, 18 ఏళ్లు నిండినవారంతా ఓటు నమోదు చేసుకోవాలని కమిషనర్ హరిత తెలిపారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్ ద్వారా జాతీయ ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా కింగ్స్ డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహన సదస్సును నిర్వహించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు.

క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : డిసెంబర్ 25,26,27 తేదీల్లో నంద్యాలలోని రామకష్ణ పీజీ కాలేజ్ ఇండోర్ స్టేడియంలో ఎపి టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్ సీనియర్ తైక్వాడో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మొత్తం 800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా నుంచి 115 మంది క్రీడా కారులు పాల్గొన్నారని ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్, ప్రకాశం జిల్లా టైక్వాండో కార్యదర్శి అయిన ఎస్‌కె.అబ్దుల్ సలాం ఓ ప్రకటనలో తెలిపారు. బంగారు పథకాలు: 28, వెండి పథకాలు : 20, కాంస్య పథకాలు: 22, మొత్తం 70 పథకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రధాన స్థానంలో నిలచి చాంపియన్‌షిప్ ట్రోఫీని నంద్యాల డిఎస్‌పి చంద్రశేఖర్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. ట్రోఫీతో పాటు మొదటి స్థానంలో నిలిచిన ప్రకాశం జిల్లా క్రీడాకారులకు పదివేల రూపాయలు క్యాష్ రివార్డును అందించారు. క్రీడాకారులను టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఉన్నం వీరాస్వామి, జిల్లా కార్యదర్శి ఎస్‌కె.అబ్దుల్ సలాం అభినందించారు.

అజీజ్‌తో ఇంటూరి రాజేష్ భేటి

ప్రజాశక్తి -కందుకూరు : నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ గురువారం నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు నగరం లోని హరనాథ పురంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అబ్దుల్ అజీజ్ నివాసంలో ఇంటూరి రాజేష్ వారి మిత్రబందంతో కలిసి భేటీ అయ్యారు. వారు పార్టీకి సంబందిచిన పలు అంశాల గురించి చర్చించారు.

వివాహిత ఆత్మహత్య

పొదలకూరు : ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో జరిగింది. పోలీసుల వివరాల మేరకు చెన్నారెడ్డిపల్లి చెందిన కె. సుజాత,పెంచలయ్య దంపతులు. వీరికి వ్యవసాయమే జీవనాధారం. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెను పొదలకూరు మండలం వీరువూరు గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. రెండో పనిచేయకుండా కుమార్తె పొదలకూరులో ఇంటర్ చదువుతోంది. కొన్ని నెలలుగా పెంచలయ్య చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. దీంతో కుటుంబ పోషణ భారమైంది. దీంతో భార్య సుజాత(42) మనోవేదను గురైంది. గురువారం ఇంట్లో చీరతో ఉరి వేసుకొంది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం పొదలకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మతి చెందింది. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీర య్యారు. పోలీసులకు పెద్ద కుమార్తె ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ కరిముల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముదిగేడులో చోరీ

పొదలకూరు : మండలంలోని ముదిగేడులో ఓ ఇంట్లో గురువారం చోరి జరిగింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి వరండాలో దాచి ఉంచిన తాళంచెవితో ఇంటి తాళం తెరచి లోనికి ప్రవేశించి, బిరువాను పగలగొట్టి చోరికి పాల్పడ్డారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గట్టుపల్లి శ్రీనివాసులు అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో సహా గ్రామ సమీపంలోని ఏరు వద్దకు దుస్తులు ఉతికేందుకు వెళ్లాడు. ఇంట్లో ఎవరు లేని విషయాన్ని గ్రహించిన దుండగులు ఇంటి వరండాలో దాచి ఉంచిన తాళంచెవి సహాయంతో ఇంటి తలుపులు తెరచి లోనికి ప్రవేశించారు. రోకలి బండతో బిరువాను పగులగొట్టి అందులో దాచి ఉంచిన 4 సవర్ల బంగారు నగలు , రెండు వెండి కడియాలను అపహరించారు. విషయంపై బాధితులు పోలీసులను ఆశ్ర యించి ఫిర్యాదు చేశారు. పొదలకూరు ఎస్ఐ కరిముల్లా కేసు నమోదు చేశారు.

వ్య.కా.స.రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

బిట్రగుంట: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8 ,9, 10 వ తారీఖున జరుగు మహాసభలను జయప్రదం చేయాలని బి మాల్యాద్రి పేర్కొన్నారు. బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు సిపిఎం ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్నారని, సమావేశం భూ సమస్యలు ,వ్యవసాయ కార్మికులు కనీస వేతనం, ఉపాధి హామీ కూలీలు పనులకు కనీస వేతనం చెల్లించాలని, తదితర అంశాలపై సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వల్ల నరహరి , మండల కమిటీ సభ్యులు పొట్టూరి శ్రీనివాసులు, ఎస్.కె అన్వర్,తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం

వ్య.కా.స.రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా కార్యదర్శి మంగళపుల్లయ్య కోరారు.తాలూక మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మహాసభలకు మాజీ ఎంపి బందకరత్ ,వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత నాయకులు విజయ రాఘవన్ ,అఖిల భారత కార్యదర్శి వెంకట్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా తల్లు శీనయ్య, రైతు సంఘం నాయకులు గంగినేని సుబ్బారాయుడు, ఉప్పలపాడు మస్తాన్, అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, నాయకులు వెంకటేష్, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విస్తృతంగా పవనన్న ప్రజా బాట

ఆత్మకూరు అర్బన్: పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలన్న దఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, గురువారానికి 30వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జూనియర్ కాలేజ్ రోడ్డు, క్రిస్టియన్ పేట, ఎరుకలసాని నగర్ ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా ఎరుకల సాని నగర్ లోని పందుల పెంపకం దారులు తమ ఆవేదనను తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు చంద్ర, నాగరాజు, తిరుమల, అనిల్, హరిబాబు, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న జనసేన నాయకులు

508మందికి వైద్యపరీక్షలు

కావలి: గుండెమడుగుల దేవదానం మెమోరియల్ ఆస్పత్రిలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు సూచనలు, సలహాల మేరకు మండలంలోని ఒట్టూరు, మోడల్ స్కూల్ లోని 508 మంది, బాలురు, బాలికలకు.గురువారం ఉచిత ఆరోగ్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రభాకర్ నాయుడు ఆస్పత్రిలోని గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్ కుమార్, దంతవైద్య నిపుణులు, డాక్టర్ వినయ్ వినోద్ బాబు, విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పరీక్షలునిర్వహించారు.కార్యక్రమంలో.డాక్టర్ డి.సుధీర్ కుమార్, కార్డియాలజిస్ట్ గుండెకు సంబందించిన వ్యాధులు, జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ప్రిన్సిపల్ శ్రీమతి ఇందిర అనిల్ కుమారి మాట్లాడుతూ ఒట్టూరు లోని మోడల్ స్కూల్లోని , విద్యార్థిని, విద్యార్థులకు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, సూచనలు, సలహాలు ఇచ్చిన డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పి.ఆర్.ఒ. ఆనంద్, మను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

కొడవలూరు: బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో ఒకటో వార్డ్ కట్టుబడి పాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్విరామంగా నిర్వహిస్తున్నామని, వెళ్లిన ప్రతి గడపలో సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు సీఎం జగన్ మోహన్ రెడ్డిని కుటుంబ సభ్యుడిగా భావించి ఆనందంతో మమ్మల్ని ఆహ్వానిస్తున్నారన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి, వైస్ చైర్ పర్సన్ కోటంరెడ్డి లలిత రెడ్డి, పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు, బుచ్చి మండల వైసిపి కన్వీనర్ చెర్లో సతీష్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సీతారామపురం

వైసిపి పాలనలోనే రాష్ట్రం అన్ని విధాల అభివద్ధి చెందుతుందని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని నాంచారమ్మ పల్లి, సింగారెడ్డిపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీసి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదల అభివద్ధి లక్ష్యంగా సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు చెరుకుపల్లి రమణారెడ్డి, మండల అధ్యక్షురాలు చింతం రెడ్డి పద్మావతి, మాజీ ఎంపిపి ఎన్.అబ్రహం, వైసీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, సర్పంచ్ సంపూర్ణమ్మ, నాయకులు పాణెం రమణయ్య, ఎంపీటీసీ సభ్యురాలు చప్పిడి వెంకటమ్మ, సుబ్బారెడ్డి, తిరుపతయ్య, తిరుపాలు, మధు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ప్రణాళికల ద్వారా గ్రామాభివృద్ధి

ఆత్మకూరు అర్బన్: పంచాయతీ ప్రణాళికలు గ్రామ అభివద్ధికి దోహదపడతాయని ఆత్మకూరు మండల అధ్యక్షులు కేత వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. ఎంపిడిఒ అధ్వర్యంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణలో అందరూ పాల్గొని విజయవంతం చేసుకొని వాటిని పంచాయతీ అభివద్ధి ప్రణాళికలలో సక్రమంగా పొందుపరిచి తద్వారా గ్రామ అభివద్ధి కషి చేయాలని కోరారు. ఎంపిడిఒ సి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం పంచాయతీ అభివద్ధి ప్రణాళికలు ద్వారా భవిష్యత్తు లో ఆర్థిక చెల్లింపులు జరిగే అవకాశాలు, ఈ శిక్షణ లో పాల్గొనే ప్రతి ఒక్కరూ శ్రద్ధగా శిక్షణ లో తర్ఫీదు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు జి.శ్రీదేవి, హరీష్, రాజీవ్, నిఖిల్, పది మండలాలకు చెందిన విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

మర్రిపాడు: మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసి దుత్తలూరు ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన షేక్ ఖాజాపీర్ ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ ఖాజా పీర్ ఉత్తమ బోధనకు,ఉన్నత వ్యక్తిత్వానికీ, విలువలకు, మంచితనానికి మారుపేరన్నారు. పాఠశాల అభివద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కషి చేశారని కొనియాడారు.విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ మాట్లాడుతూ నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి బదిలీపై వెళ్లిన ఇలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం మంచి సంప్రదాయ మన్నారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ విష్ణు కుమార్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు అరుణ, కలిశెట్టి రాజేంద్రకుమార్, సునీత పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, రేవతి, వెంకటరెడ్డి, రబ్బాని బాషా, మాధవరావు, ఖాజా రసూల్, పద్మ, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

సచివాలయంలో జెసి తనిఖీ

మర్రిపాడు: మండలంలోని డిసి పల్లి గ్రామ సచివాలయాన్ని జెసి కూర్మనాథ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యో గులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలందిం చాలన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలి చ్చారు. ఆయన వెంట డిప్యూటీ తహాశీల్దార్ ఆనందరావు, సచివాలయ సిబ్బంది, ఉన్నారు.

ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

కావలి

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం గాయత్రినగర్ లోని నలంద జూనియర్ కళాశాల ఆవరణంలో తాళ్లపాళెం 'ఆశానికేతన్ "నిర్వాహకుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నలంద యాజమాన్యం ,విద్యార్థులు ఎయిడ్స్ బాధితులకు బట్టలు, నిత్యావసర వస్తువులు, పండ్లు, నగదును ఆశానికేతన్ నిర్వాహకులు సిస్టర్ మేరీ, సిస్టర్ జెనివా, తదితరులకు వితరణగా అందజేశారు. నలంద విద్యాసంస్థల చైర్మన్ ఎం.డి. మజహర్‌ని, డైరెక్టర్ ఎం.డి.ఫహీంని, కాలేజి ప్రిన్సిపల్ ఎస్.కె.జీలానిబాషా, స్కూల్ ప్రిన్సిపల్ జోత్స్న, అధ్యాపకబృందాన్ని, విద్యార్థులను ఎయిడ్స్ సంస్థ నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా నలంద డైరెక్టర్ ఎం.డి.ఫహీమ్ మాట్లాడుతూ విద్యార్థు లకు ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలియజేశారు.

మర్రిపాడు

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో

ఆత్మకూరులో మాట్లాడుతున్న జడ్జి

సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి హెచ్ఐవి వైరస్ వల్ల వస్తుందన్నారు.ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎబిసి సూత్రం పాటించాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రోజ్లిన్, ఆరోగ్య విస్తరణాధికారులు కొం డారెడ్డి, ఎస్.కె మొహమ్మద్ జావిద్ సూపర్వైజర్లు ఎస్కే సైదా, ఎస్కే ఖాజా మొహిద్దిన్, ఎఎన్ఎంలు రోజ్ మేరీ, నాగమణి, రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్లు కె. ఓబయ్య, అంకిరెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

కొడవలూరు

శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఆవరణ నుండి బయలుదేరి మనమ్మగుంట, కాలనీ మీదుగా నార్త్ రాజుపాళెం సెంటర్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ కుమార్ బాబు తెలిపారు.

ఆత్మకూరు అర్బన్

అక్రమ లైంగిక సంబంధాలు, ద్వారా ఎయిడ్స్ ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ తెలిపారు. గురువారం ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో సీనియర్ సివిల్ జడ్జ్ రాజేష్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాజేష్ మాట్లాడుతూ సురక్షితంకాని అక్రమ లైంగిక సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాధి ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ద్వారా అన్ని రకాల వైద్య సదుపాయాలు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎస్ఐ శివశంకరరావు మాట్లాడుతూ కరోనా వైరస్ కు వ్యాక్సిన్ కనుక్కున్నారు గాని హెచ్ఐవికు వ్యాక్సిన్ ఇంతవరకు కనుక్కోలేదని దీనిని బట్టి ఎయిడ్స్ ఎంత ప్రమాదకరమో ప్రతి ఒక్కరూ అర్థం చేసు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, న్యాయ వాదులు మాట్లా డారు. కార్యక్రమంలో వైద్యశాల వైద్యులు, సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయ వాదులు ఎల్వి రమణయ్య, నందా ఓబులేసు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సిద్ధం పెంచల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో మాట్లాడుతున్న విద్యాధికారి

ఉదయగిరి

హెచ్ఐవి ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని గండిపాలెం పిహెచ్‌సి ఆరోగ్య విద్యాధికారి వెంకటసుబ్బయ్య అవగాహన కల్పించారు. గురువారం స్థానిక మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఐవి ఎయిడ్స్ కు మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమ న్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వర్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఆకుల నరసింహులు, ఆరోగ్య పర్య వేక్షకులు అక్బర్ బాషా, కళాశాల అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

అల్లూరు: మండలంలోని నార్త్ మోపూరు వద్దగల దేవి రెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్‌లో గురువారం కీర్తిశేషులు దేవి రెడ్డి సుబ్బరామిరెడ్డి 34వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు రఘురాం రెడ్డి సుమారు 400 మంది పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు దేవి రెడ్డి దశరథరామిరెడ్డి మాట్లా డుతూ మా తండ్రి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. చారిటబుల్ ట్రస్టులో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడ్మిన్ మేనేజర్ ఇందుపూరు అనిల్ కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఇన్‌ఛార్జ్ రామచంద్ర రావు పాల్గొన్నారు.

తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భూమి ఆక్రమించారని వినతి

కోవూరు :రామలింగేశ్వరరావు భూమి ఆక్రమణకు గురైందని కోవూరు సిపిఎం మండల కమిటీతో కలిసి తహాశీల్దారు పద్మజకు వినతి పత్రాన్ని అందజేశారు. పెద్ది రామలింగేశ్వర రావు భూమికి హద్దులు కనబరిచి సర్వే చేయించాలని కోరారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, ఎస్ కె.బాబు, పందేటి సురేంద్ర, ఎస్‌కె చాంద్ బాషా, పెరుమాళ్ళ హరి కష్ణ కుమార్, రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టీంకు శ్రీచైతన్య విద్యార్థి ఎంపిక

కావలి: ఇటీవల నవంబర్ 23,24 తేదీలలో ఆత్మకూరులో నిర్వహించిన కబడ్డీ పోటీలకు కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి కోమల్ యాదవ్ ప్రతిభను కనబరిచి, యూనివర్సిటీ కబడ్డీ టీమ్‌కు ఎంపిక య్యాడు.ఈసందర్భంగా గురువారం కళాశాలలో క్రీడాకారుడుని, కరస్పాండెంట్ డాక్టర్ బెజ వాడ రవికుమార్, కళాశాల డైరెక్టర్,పి. జానకిరామ్, కళాశాల ప్రిన్సిపల్ పి.వి.రావు, రవి కాంత్‌లు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ఫిజికల్ డైరెక్టర్స్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు.

ఉచిత కుట్టు శిక్షణ

కావలి: స్థానిక వెంగళరావు నగర్లోని ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో గురువారం 5వ బ్యాచ్‌కి శిక్షణ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా.రఘు కుమార్‌రెడ్డి, ఎం.అజిత్ బాబు, యమ్ వి యన్ ప్రసాద్ రావు, ప్రధానోపాధ్యాయులు నేలటూరి.శివ ప్రసాద్ రెడ్డి, ట్రైనర్ మస్తాన్, సంస్థ అధ్యక్షుడు సురేంద్రపాల్గొన్నారు. బుర్లా రఘు కుమార్ రెడ్డి కుట్టు శిక్షణ 5వ బ్యాచ్‌ని ప్రారంభించారు. ఈ 5వ బ్యాచ్‌కి మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్న ట్రైనర్ మస్తాన్‌కి గంధం ప్రసన్నాంజనేయులు మూడు నెలల పాటు ప్రతి నెలా రూ. 7వేలు జీతం అందజేస్తామన్నారు.

ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్‌అసోసియేషన్ ఏర్పాటు

ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు డివిజన్ బహుజన ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ శాఖను గురువారం ఏర్పాటు చేశారు. ఆత్మకూరులోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆత్మకూరు డివిజన్ బీఎస్పీ అధ్యక్షుడు నంద ఓబులేష్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు బి.ఎస్.పి ఆత్మకూరు నియోజకవర్గం అధ్యక్షులు నందా ఓబులేసు ప్రకటించారు. అసోసియేషన్ డివిజనల్ అధ్యక్షుడిగా పంతగాని కొండలరావు, డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై. శ్రీహరి, ఉపాధ్యక్షులు పి ఏడుకొండలు, కార్యదర్శి బాలరాజు, డివిజనల్ వర్కింగ్ కార్యదర్శి అబ్దుల్, డివిజనల్ సంయుక్త కార్యదర్శి ఆరిఫ్, డివిజనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగయ్య, కోశాధికారి మాధవరాజు ఎన్నికయ్యారు.

క్వారీతో పొంచి ఉన్న ప్రమాదం

కావలి: డివిజన్ జలదంకి మండలం, గట్టుపల్లి చింతపాళెంలోని "అన్నవరం క్వారీ"తో రైతులకు, ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని, ఇందువల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి, గ్రామంలో ఇబ్బంది కరంగా తయారైన ఈ క్వారీని తొలగించాలని ఉపసర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ మేరకు కావలి "జర్నలిస్టుక్లబ్"లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గత 20 సంవత్సరాలుగా పెట్టి ఉన్న ఈ క్వారీతో రైతులకు పంటలు సరిగా పండడంలేదన్నారు. ఈ క్వారీని కొన్ని హెక్టార్లను లీజుకు తీసుకుని ఎక్కువ హెక్టార్లలో మైనింగ్ (కంకర)చేస్తున్నారని ఆరోపించారు. ఈ కంకర కోసం భూమిపై నుంచి అనేక మీటర్ల లోతులో "బ్లాస్టింగ్"చేస్తున్నందువల్ల వైబ్రేషన్ వచ్చి, ఇంటి గోడలు,శ్లాబులు పగుళ్ళు వస్తున్నాయన్నారు. ఈ క్వారీ చుట్టూ అనేక వందల ఎకరాల అనాధీనం, పోరంబోకు భూమిని బడుగు, బలహీనవర్గాల ప్రజలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. వాళ్లకు పట్టాలు ఇస్తామని చెప్పి ,వాళ్ళచేత సంతకాలు చేయించుకుని హైకోర్టులో కేసు వేశారని ఆరోపించారు. దీనికి కారణం స్థానిక అధికారపార్టీ నాయకుడు ఈ క్రషర్‌పై ఎవరైనా అర్జీ పెడితే బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఈ క్వారీ నిర్వాహకులు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం(జి.ఎస్.టి., సీనరేజి)తక్కువ మొత్తంలో కడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. రోజుకు కొన్నివందల లారీలు కంకర, రాళ్ళు, గ్రావెల్ తోలుకుంటున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా ఉన్న ఈ క్వారీని ఆపకపోతే సమీప గ్రామాల ప్రజలు, రైతులు, కలిసి,ఆందోళన చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఇకనైనా అధికారులు స్పందించి, గట్టుపల్లి చింతలపాళెం ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో గ్రామస్తులు గొట్టిపాటి మస్తానయ్య పాల్గొన్నారు.

ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి వితరణ

బిట్రగుంట: బోగోలు మండలం, కడనూతల గ్రామంలో ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్, రోట్రాక్ విద్యార్థినీ విద్యార్థులు సహాయంతో ఎయిడ్స్ డే సందర్భంగా ముంగమూరు కూడలిలో గల భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి బియ్యం, పప్పులు నూనెలు, పిల్లలకు పండ్లు బిస్కెట్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్ కుమార్, ఆదరణ కేంద్ర నిర్వాహకులు సింహాద్రి పాల్గొన్నారు.

ఇంటి వద్దనే చక్కటి చదువులు

ఉదయగిరి: పదవ తరగతి విద్యార్థులు ఇంటి వద్ద చక్కగా చదవాలని వెంగళరావు నగర్ ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని పదవ తరగతి విద్యార్థుల ఇంటింటా ఎస్ఎంసి చైర్మన్ తో అమె తిరుగుతూ పర్యవేక్షించారు. విద్యార్థుల చదువులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు నవంబర్ 30వ తేదీ నుంచి రాత్రి 6.50 నుంచి 9 గంటల ఇంటి వద్దనే చదివించాలని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా విద్యార్థులు చదువుతున్నారో లేదో తనిఖీ చేసేందుకు ఇంటింటికి ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, జ్యోతి, శ్రీనివాసులు, శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ ఎన్ లక్ష్మమ్మల సహకారంతో విద్యార్థుల చదువులను సందర్శించారు. వారి సందేహాలను తీర్చి ఎఫ్ఎ2 పరీక్షల పై దష్టి సారించి మంచి మార్కులు సాధించాలని కోరారు.

మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

'ఇదేమీ ఖర్మ' మన రాష్ట్రానికి

విడవలూరు: మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెముకుల కష్ణ చైతన్య యాదవ్ శుక్రవారం జరగబోవు 'ఇదేమీ కర్మ' మన రాష్ట్రానికి అంటూ కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి ధినేష్ రెడ్డి దిశానిర్దేశం మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని రెండవ తేదీ రామతీర్థం నుంచి ప్రారంభం చేయనున్నారని తెలిపారు.పోలంరెడ్డి ధినేష్ రెడ్డి నాయకత్వం లో నియోజకవర్గ పరిధిలోని అన్నీ గ్రామాల్లో తిరిగి ప్రజలను చైతన్య పరచి ఈ అసమర్థ అవినీతి పాలనకు చరమగీతం పాడుతామని కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కష్ణ చైతన్య, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇమామ్ బాషా, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రామతీర్థం గ్రామపార్టీ అధ్యక్షుడు గోపి, వెంకటరమణ సుమంత్, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి సుస్మిత ఎంపిక

ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని బొమ్మిశెట్టి సుస్మిత ఇటీవల చెన్నైలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీ లలో గోల్డ్ మెడల్.. సాధించింది.. గురువారం ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వాసు బాబు కళాశాల అధ్యాపక బందం విద్యార్థులు బొమ్మిశెట్టి సుస్మితను అభినందించారు.

విగ్రహానికి పూలమాలేస్తున్న ఎంఎల్ఎ

మాగుంట సేవలు ఎనలేనివి

కావలి: నియోజకవర్గంలో, పట్టణంలోను మాగుంట కుటుంబీకులు చేసిన సేవలు వెలకట్టలేనివని కావలి ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కీర్తిశేషులు మాగుంట సుబ్బరా మిరెడ్డి వర్ధంతి సందర్భంగా మాగుంట కుటుం బీకుల అభిమానులు, కావలి ఎంఎల్ఏ అనుచరులు, కలిసి ఆయన విగ్రహానికి పూలమాల లేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడారు. కార్యక్రమంలో మాగుంట కుటుంబ అభిమానులు షేక్.రషీద్, గంధం ప్రసన్నాంజ నేయులు, పందిటి కామరాజు, కనుపర్తి రాజశేఖర్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కలికి శ్రీనివా సులురెడ్డి, నగళ్ళ శ్రీనివాసకిరణ్, అనుమోలు శెట్టిశివ, కుందుర్తి కామయ్య, పర్వీన్‌జాని, దస్తగిరి, కమర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

కావలి

మాజీ ఎంపీ, కావలి ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి 27వ వర్ధంతి, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత సుబ్బరామరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఉమ రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమ, వైస్.ప్రిన్సిపల్ కిరణ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు అంగన్‌వాడీలు వినతి

ఆత్మకూరు అర్బన్: మండలాన్ని ఇతర ప్రాజెక్టుకు బదిలీ నిలుపుదల చేయాలని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాటాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆత్మకూరు పరిధిలోని ఆత్మకూరు, అనంతసాగరం, ఎఎస్ పేట మండలాలు ఆత్మకూరు ప్రాజెక్ట్ ప్రారంభం నుంచి సాగుతుందన్నారు. ఈ మూడు మండలాలను పాలనా సౌలభ్యం కోసం అధికారులు మూడు సెక్టార్లుగా విభజించి సిడిపిఒ ఆధ్వర్యంలో ఒక్కొక్క సెక్టార్‌కు ఒక్కో సూపర్‌వైజర్ నిమతులై పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

నిర్మాణపనులు పూర్తి చేయాలి

సీతారామపురం:: బెంగళూరు నుంచి కడప మీదుగా సీతారామపురం మండలాన్ని తాకుతూ విజయవాడకు వేయబోయే జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే మండలానికి మహర్దశ వస్తుందని జెసి కూర్మానాధరావు తెలిపారు. గురువారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన జాతీయ రహదారి నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణ సదస్సు కార్యక్రమానికి వచ్చిన ఆయన మాట్లాడారు. సీతారామపురం నుంచి ప్రకాశం జిల్లా కొత్తపల్లి మీదుగా ఉలవపాడు వరకు 66 కిలోమీటర్ల ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరలో జరగనున్నాయని తెలిపారు. జాతీయ రహదారి పూర్తయితే సీతారామపురం, నారాయణమ్మపేట మారం రెడ్డి పల్లి, గుండుపల్లి, పబ్బులేటిపల్లి గ్రామ పరిసర ప్రజలకు ఉపాధి అవకాశాలు సైతం మెండుగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో తహాశీల్దార్ షాజియా బేగం, విఆర్‌ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్

ఆటో స్టాండ్ ఏర్పాటు

ఇందుకూరుపేట: మండలంలోని గంగపట్నం గ్రామంలో శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆటో స్టాండ్ సిఐటియు ఆధ్వర్యంలో 28 మంది ఆటో కార్మికులతో నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆటో యూనియన్ జెండాను సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ ఆవిష్కరించారు. ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పూలమాలవేసి ప్రారంభి ంచారు. అనంతరం టివివి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో కోట్ల మంది ఉపాధి పొందుతున్న ట్రాన్స్‌పోర్టు రంగంలో ఎంవి యాక్ట్ సవరణ చట్టం ద్వారా ప్రయివేట్, విదేశీ కంపెనీలైన ఓలా , ఊబర్ వంటి వాటికి దేశంలో అవకాశం కల్పించారన్నారుఅనంతరం రాజా మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థల ద్వారా నడుస్తున్న ఇన్సూరెన్స్ ప్రీమియంను నిలిపివేసి, స్వయానా ప్రభుత్వమే బాధ్యత తీసుకొని నిర్వహిం చాలనీ, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల సిపిఎం, సిఐటియు రైతు సంఘం నాయకులు, కోటేశ్వరరావు, శ్యామ్ రెడ్డి, వేణు, వరప్రసాద్, శివ, గంగపట్నం మాజీ సర్పంచ్, మైపాడు స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, శాంతన్ కుమార్ పాల్గొన్నారు.

డప్పు కళాకారులను గుర్తించాలి

అనంతసాగరం: స్థానిక ఎస్‌సి కాలనీలోని స్కూల్ వద్ద గురువారం డప్పు కళాకారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు తల్లు శివయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం డప్పు కళాకారులను గుర్తించడం లేదని, వారికి ఎలాంటి గుర్తింపు కార్డులు ఇవ్వలే దన్నారు. ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలకు దూర మయ్యారని, అర్హులైన డప్పు కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 11 మంది సభ్యులతో మండల డప్పు కళాకారుల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంగినేని సుబ్బారాయుడు, సిఐటి మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

బీరువా వితరణ

ఉదయగిరి: కీర్తిశేషులు షేక్ గాజుల ఇబ్రహీం రిటైర్డ్ ఉపాధ్యాయులు జ్ఞాపకార్థం గా యుటిఎఫ్ కార్యాలయంకు ఉపాధ్యాయులు మున్నా బీరువాను బహూ కరించారు. గురువారం స్థానిక బాలాజీ నగర్ లోని యుటిఎఫ్ కార్యాల యంకు తండ్రి జ్ఞాపకార్థంగా ఉపాధ్యాయులు మున్నా రూ. 7వేలు రూ బీరువాను బహూకరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న యుటిఎఫ్ కార్యాల యంకు మా తండ్రి పేరున బీరువా వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, మండలాల నాయకులు ఎలీషా, శీను, రంతూజానీ, రామకష్ణ పాల్గొన్నారు.

గుడినరవలో పారిశుధ్య పనులు

ఉదయగిరి: గ్రామ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పంచాయతీ కార్యదర్శి ఆవుల. వెంకట రమణయ్య సిబ్బందితో చేపడుతున్న పనులను సర్పంచ్ కొల్లుబోయిన కష్ణ పర్యవేక్షించారు. గురువారం మండల పరిధిలోని తిరుమలా పురం గ్రామ పంచాయతీ లోని గుడినరవ గ్రామంలో పారిశుధ్య పనులను కార్యదర్శి సిబ్బందితో ముమ్మరంగా చేపట్టారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ క్రాఫ్ తప్పనిసరి

వరికుంటపాడు: 2022 సీజన్లో ఈ క్రాఫ్ చేయించుకున్న ప్రతి రైతు భౌతిక రసీదులు పొందాలని సర్పంచ్ సూచించారు.ప్రభుత్వం నుంచి వచ్చే ఎటువంటి రాయితీలను పొందా లన్నా ఈక్రాప్ తప్పనిసరి అన్నారు.గురువారం స్థానిక సచివాలయంలో ఖరీఫ్ పంటకు సంబంధించిన రసీదులు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో విఎఎ చంద్ర శేఖర్, పంచా యతీ సెక్రెటరీ శ్రీనివాసులు, విఆర్‌ఒలు శేషారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MADAMALA YELLAIAH(Old Name) resident of H.No: 23/221, 3rd Floor Radhika Residency, Pendamvari Street, Ravichettu Center, Fathekhanpeta , Nellore-524003, SPSR Nellore District, A.P. Hereby declare that I have Changed my name as **MADAMALA YELLA REDDY** (New Name) S/o MADAMALA VENKATA NARASA REDDY.

డాక్యుమెంట్లు పోయినవి

గూడల మాలకొండయ్య అను నేను కావలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన నాకు చెందిన **7600/2010, 368/2011, 1868/2016** నెంబర్లు గల 3 ఒరిజినల్ డాక్యుమెంట్‌లు తీసుకుని కావలి పట్టణంలో కోర్టువీధిలో ఉన్న జెరాక్స్‌షాపుకు వెళ్ళ చుండగా **తే27-11-2022**దిన పోయినవి. కావున ఎవరికైన దొరికిన యెడల మాకు అప్పజెప్ప గలరు.
ఇట్లు
గూడల మాలకొండయ్య,
కావలి టౌన్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
మొబైల్ నెం. **9949909252**

IN THE COURT OF THE VTH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD TELANGANA
O.S.No. 2008 OF 2020
BETWEEN:
M/s. Aurobindo Pharma Ltd. ....Plaintiff
AND
K. Sunil Reddy and Others. ....Defendants
To,
1.K. Sunil Reddy S/o. K. Bhaskar Reddy, R/o. H.no. 4-125/1, Sai Colony, Boppapuram, Venkatagiri, Nellore, A.P. - 524132.
2. K. Bhaskar Reddy S/o. Rama Chandra Reddy R/o. H.No. 4-125/1, Sai Colony, Boppapuram, Venkatagiri, Nellore,A.P. - 524132
.... Defendants No.s 1&2
Whereas the Plaintiff Company filed the above suit against you for recovery of damages/money. The above suit is posted to **21.12.2022** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with you defense if any at **10:30** a.m. on the above said date before the hon'ble Court, failling which the suit will be heard and determined exparte
(BY ORDER OF THE HON'BLE COURT)
K. VENUGOPAL REDDY
Advocate
4-92/2/A, 1st Floor, Opp. Meeseva & GHMC, Chandanagar, Hyderabad- 500 050.